teluguislam.net



# నికాహ్ సమయంలో ప్రత్యేక దీవెనలు

**138వ అంశం నికాహ్ అవగానే వధూవరుల కోసం ఈ విధంగా దుఆ చేయాలి.**

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) నికాహ్ చేసుకున్న వారిని ఈ విధంగా ఆశీర్వదించేవారు:

((بَارَكَ اللهُ لَكَ وَ بَارَكَ عَلَيْكُمَا وَ جَمَعَ بَيْنَكُمَا فِيْ خَيْرٍ. )) رَوَاهُ أَبُوْدَاوُدَ (١) (صحيح)

బారకల్లాహు లక వ బారక అలైకుమా వ జమఅ బైనకుమా ఫీ ఖైర్

"(అల్లాహ్ నీకు మరియు మీరిద్దరికీ శుభమొసగుగాక! మీరిద్దరి మధ్య శుభాన్ని, ఏకీభావాన్ని సృజించుగాక!)" (అబూదావూద్-2130 సహీహ్)[1]

**139వ అంశం మొదటి కలయికలో వరుడు తన వధువు కొరకు ఈ విధంగా ప్రార్థించాలి:**

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "మీలో ఎవరయినా స్త్రీని వివాహమాడినా లేదా బానిసను కొనుగోలు చేసినా ఈ విధంగా వేడుకోవాలి:

(( أَللّٰهُمَّ إِنِّيْ أَسْئَلُكَ خَيْرَهَا وَ خَيْرَ مَا جَبَلْتَهَا عَلَيْهِ وَ
أَعُوْذُبِكَ مِنْ شَرِّهَا وَ شَرِّ مَا جَبَلْتَهَا عَلَيْهِ )) رَوَاهُ أَبُوْدَاوُدَ (٢) (حسن)

"అల్లాహుమ్మ ఇన్నీ అస్ అలుక ఖైరహా వ ఖైర మా జబల్తహా అలైహి వ అవూజుబిక మిన్ షర్రిహా వ షర్రి మా జబల్తహా అలైహి."

(ఓ అల్లాహ్! నేను నీ నుండి ఈ స్త్రీలోని మేలును అర్థిస్తున్నాను. ఏ నైజంపై ఈమెను పుట్టించటం జరిగిందో దాని మేలును అర్థిస్తున్నాను. ఈమెలోని కీడు నుంచి నీ శరణు వేడుతున్నాను. ఏ స్వభావంపై ఈమెను సృజించటం జరిగిందో దాని కీడు నుంచి నీ శరణు కోరుతున్నాను.)" (అబూదావూద్-2160 హసన్)[2]

---

1. సహీహ్ సుననె అబీదావూద్,లిల్ అల్‌బానీ-రెండవ భాగం: హ.నెం.1866
2. సహీహ్ సుననె అబీదావూద్, లిల్ అల్‌బానీ- రెండవ భాగం, హ.నెం.1892